క్లుప్తంగా

భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



ఉపాధ్యాయిని మహాలక్ష్మిని సత్కరిస్తున్న సహోపాధ్యాయులు

అనపర్తి: ఉపాధ్యాయులు భావిష్యత్ తరాలను తీర్చిదిద్దే కళాకారులని అనపర్తి శ్రీరామారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి అన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు తమలంపూడి మహాలక్ష్మి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంఈవో నల్లమిల్లి సత్తిరెడ్డి మహాలక్ష్మిని శాలువాతో పూలమాలలతో నూతన వస్త్రాలతో సత్కరించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో మండపేట రామచంద్రపురం ఎంఈఓ సీహెచ్ వి.సోమిరెడ్డి, తాడి వీర్రెడ్డి, తొండంగి ప్రధానోపాధ్యాయులు కొట్టు సత్యనారాయణ, శ్రీమతి సుజాత ,వివిధ ప్రాంతాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,

రోగాలపై అవగాహన అవసరం

బిక్కవోలు: రోగాలపై అవగాహన అవసరమని కొంకుదురు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జి.విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె కొమరిపాలెం గ్రామంలోని వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 84 మంది హెచ్‌బీ, బీపీ, డెంగీ, ఆర్‌డీ పరీక్షలు చేసి వైద్య సేవలు అందించారు.

ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి ప్రణాళిక



సీతానగరం ఆర్టీసీ బస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరం ఆర్టీసీ బస్ స్టేషన్ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆర్టీసీ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా అధికారి వైఎస్ మూర్తి, గోకవరం డిపో మేనేజర్ సుజాత మార్గరేట్ తెలిపారు. మంగళవారం సీతానగరం ఆర్టీసీ బస్ స్టేషన్‌ను ఆర్టీసీ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా అధికారి వైఎస్ మూర్తి, గోకవరం డిపో మేనేజర్ సుజాత మార్గరేట్ పరిశీలించారు. బస్ స్టేషన్ వెనుక ఉన్న మరుగుదొడ్డులను పరిశీలించారు. స్థలం ఎంతవరకు ఉంది, ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై చర్చించారు. అనంతరం తహసీల్దార్ ఎ.శ్రీనివాస్‌ను కలిసి చర్చించారు. బస్ స్టేషన్‌ను అభివృద్ధికి పరిపాలనపరమైన అనుమతుల కొరకు తహసీల్దార్‌ను కలిసామని, వారుపై అధికారుల దృష్టిలో ఉంచి పది రోజుల్లో తెలియజేస్తామని అన్నారు.

కొనసాగుతున్న వైద్యశిబిరం



ములకల్లంక శిబిరంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ యేసురాణి

సీతానగరం: గోదావరి వరద తగ్గే వరకు ములకల్లంకలో వైద్యశిబిరం కొనసాగుతాయని బొబ్బిల్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఈ ఏసురాణి తెలిపారు. మంగళవారం ములకల్లంకలో నెలకొల్పిన వైద్యశిబిరంలో డాక్టర్ ఏసురాణి పలువురికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి వరద ఉధృత్తంగా వస్తుందని, గోదావరి మధ్యలో ఉన్న ములకల్లంక గ్రామంలో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. వరద తగ్గే వరకూ శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వైఎస్ రాయుడు, ఎంఎల్‌హెచ్‌పీలు శ్వేత, ప్రశాంతి, ఏఎన్ఎంలు టి.అరుణ, దుర్గాదేవి, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఆశావర్కర్లు జె.లక్ష్మికుమారి, ఎన్.నాగమణి, కె.పార్వతి, కె.రమణ తదితరులు పాల్గొన్నారు

బంగారం, వెండి వస్తువుల చోరీ

రాజమహేంద్రవరం రూరల్: ఇంటిలో ఎవరూ లేని సమయంలో 44.5గ్రాముల బంగారం, 37తులాల వెండి వస్తువులు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని శాటిలైట్‌సిటీ ఇందిరమ్మ కాలనీకి చెందిన కణజాల దుర్గాభవాని మంగళవారం బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. శాటిలైట్‌సిటి ఇందిరమ్మకాలనీలో దుర్గభవానీ తల్లిదండ్రులు, ఇద్దరు చెల్లెళ్లతో నివాసం ఉంటోంది. సోమవారం తెల్లవారు జామున దుర్గాభవానీ పెద్ద చెల్లి పెట్రోలు బంకులో పని చేసేందుకు వెళ్లగా, తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లారు. దుర్గాభవానీ కూడా ఉదయం 9 గంటల సమయంలో ప్రైవేటు జాబ్‌కు వెళ్లింది. చిన్న చెల్లి 11 గంటలకు చర్చికి వెళ్లింది. అయితే మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పెద్దచెల్లి ఇంటికి వచ్చి తలుపు తీసుకుని వెళ్లగా వెనుక తలుపు తీసి ఉండి, మంచంపై వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. విషయం తెలిసి ఇంటికి వచ్చి చూడగా బీరువాలోని 44.5 గ్రాముల బంగారపు వస్తువులు, 37 తులాల వెండి వస్తువులు చోరీకి గురయ్యాయని దుర్గాభవాని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు బొమ్మూరు ఎస్సై కె.రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సీతానగరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



విద్యార్థిని జాహ్నవికి నగదు బహుమతి అందిస్తున్న ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగం నియోజకవర్గ చైర్మన్ ఈశ్వరుడు



సింగంపల్లిలో వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు



రామవరంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు ప్రజలు

పేదల గుండె చప్పుడు మహానేత వైఎస్సార్

- సంక్షేమ సారథికి నివాళి
- పలు సెంటర్లలో సేవా కార్యక్రమాలు

పెదపూడి: పేదల గుండె చప్పుడు మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి కొనియాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జి.మామిడాడలో మంగళవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలులు వేసి నివాళులు అర్పించారు. ఏటా మాదిరిగానే భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి నాగుమళ్ల వీరభద్రరావు, ద్వారంపూడి వెంకటరెడ్డి(చింతపండు), ఉప సర్పంచి మేడపాటి తాతారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సబ్బెళ్ల అమ్మిరెడ్డి, ఫ్యామిలీ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు ద్వారంపూడి భాస్కరరెడ్డి, అనపర్తి నియోజకవర్గం గ్రామ పంచాయతీ విభాగం అధ్యక్షుడు సబ్బెళ్ల మోహన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు జి.మురళీకృష్ణారెడ్డి, కర్రి వీర్రెడ్డి, మాజీ ఎంపీపీ కర్రి శ్రీవెంకటరెడ్డి, ద్వారంపూడి శ్రీనువాసురెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పెదపూడిలో ఎంపీటీసీ-1 సభ్యుడు, మండల పరిషత్ విప్ సమ్మంగి దుర్గాప్రసాద్, నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, నాయకులు కాకర సాయిబాబు, ఎస్సీసెల్ కన్వీనర్ సాంబత్తుల చంటి, పార్టీ మండల రైతు విభాగం కన్వీనర్ మార్ని వెంకట్రావు, ఈదేటి రాంబాబు,కాకర చందు, తిప్పాన వెంకట్రావు, మార్ని పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి

అనపర్తి: అనపర్తి కెనాల్ రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలసి ఆయన వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కుతుకులూరులో ఉపసర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి, నియోజకవర్గ యువజన నేత పడాల దుర్గారెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజలు డాక్టర్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల మదిలో శాశ్వతంగా ముద్రించబడిన రూపం మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిదని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. రామవరం గ్రామంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.



జి.మామిడాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



రాజానగరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పెద్దిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ, జక్కంపూడి రాజా తదితరులు

చిరస్మరణీయుడు వైఎస్సార్

రాజానగరం: ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి వైద్య సేవలతోపాటు ఫీజురీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి ఎన్నో ప్రజారంజకమైన సంక్షేమ పథకాలను అందించిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజా హృదయాలలో చిరస్మరణీయుడేనని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజానగరంలోని వైఎస్సార్ జంక్షన్‌లోని ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెదిరెడ్డి రామచంద్రారెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి, యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, రుడా మాజ చైర్మన్ షర్మిలారెడ్డి, నియోజకవర్గంలోని రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల కోఆర్డినేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రారాజు

రంగంపేట: సంక్షేమ రారాజుగా ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతిని మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభద్రంపేట, సింగంపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రంగంపేట, వడిశలేరు, చంద్రేడు, పెదరాయవరం, కోటపాడు, మర్రిపూడి, సింగంపల్లి, నల్లమిల్లి, దొంతమూరు, వీరంపాలెం, ముకుందవరం, వెంకటాపురం, ఎస్టీ రాజాపురం, దొడ్డిగుంట తదితర గ్రామాల్లో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, పాలాటి నాగేశ్వరరావు, కొల్లాటి ఇజ్రాయేలు, పోతుల బులివీర్రాజు, అడబాల వెంకటేశ్వరరావు, మాచిన గోవిందరాజు, జాస్తి సత్తిబాబు, గవరసాని రాజు, వేము చిరంజీవి, నల్లా దుర్గాప్రసాద్, చెక్కపల్లి నాని, గండి వెంకటేశ్వరరావు, నాగులపల్లి రామచంద్రరావు, మాగాపు వెంకటరమణ, అడబాల వెంకటేష్‌ల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

కోరుకొండ మండలంలో..

కోరుకొండ: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గుమ్ములూరు, కాపవరం, బూరుగుపూడి, దోసకాయలపల్లి, కోటికేశవరం, గాడాల, నర్సాపురం, బొల్లెద్దుపాలెం, కణుపూరు తదితర గ్రామాల్లో కార్యక్రమాలు జరిగాయి.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

బిక్కవోలు: ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర వైఎస్సార్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్కవోలు వైఎస్సార్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలోని ఏఎంసీ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బుద్దాల కన్నారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు యమసాని రవి పాల్గొన్నారు. ఊలపల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, పందలపాక పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ కిలపర్తి సత్యనారాయణ, బొడ్డు ముత్యాలరావు పాల్గొన్నారు. జెడ్పీసీటీ రొంగల పద్మావతి, ఎంపీటీసీలు కొంకుదురు పివి, నల్లమిల్లి అమ్మిరెడ్డి, సర్పంచులు సత్యంశెట్టి వెంకటరమణ, సత్తి వీరమణి, గండికోట వీరభద్రరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఇలపల్లి, ఆర్‌ఎస్‌పేట, బలభద్రపురం, ఆరికరేవుల, కొమరిపాలెం మోళ్లూరులో వైఎస్సార్ విగ్రహాలకు నివాళు అర్పించారు.

పేదల కోసం పథకాలు అమలు

సీతానగరం: రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలందించిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పెదపాటి డాక్టర్‌బాబు, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సీతానగరం మదర్ థెరిసా సెంటర్‌లో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల సమాఖ్య సంఘం అధ్యక్షులు కోండ్రపు ముత్యాలు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వలవల వెంకట్రాజు (తోటలో రాజు), మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసు, వలవల సత్తిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, రొట్టెలు అందించారు. మాజీ పీఏసీఎస్ చైర్‌పర్సన్ మట్ట వసంతరావులంకూరులోని ఇరు రామాలయాలకు 20 కుర్చీలు, పాఠశాలకు పది కుర్చీలు అందించారు.



అనపర్తి కెనాల్ రోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి



కాపవరంలో వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ,అభిమానులు

చినకొండేపూడిలో

చినకొండేపూడిలో పార్టీ ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగం నియోజకవర్గం చైర్మన్ పోలినాటి ఈశ్వరుడు, సర్పంచ్ చెరుకూరి శ్రీనివాస్, కోనే శ్రీనివాసరావు (ఇంద్ర), యర్రంశెట్టి బాబులు, వడ్లమూరి దివాకరరాజు, చిడిపి బంగారయ్య తదితరులు పూలమాలులు వేసి నివాళ్లర్పించారు. వృద్ధులకు రెట్టెలు, పండ్లు అందించారు. జెడ్పీహెచ్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని బచ్చు జాహ్నవి రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మింటన్‌లో తృతీయస్థానం కై వసం చేసుకున్న సందర్భంగా పార్టీ ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగం నియోజకవర్గం చైర్మన్ పి.ఈశ్వరుడు నగదు బహుమతిని అందించారు.

ఘనంగా అన్నసమారాధనలు



జి.మామిడాడలోని వరసిద్ధి వినాయకుని ఆలయం వద్ద అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

పెదపూడి: జి.మామిడాడ గ్రామం శివారు బిక్కవోలు వెళ్లే దారిలోని వరసిద్ధి వినియకుని ఆలయం వద్ద వినాయకుడు చవితి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు సుమారు 7వేల మందికి అన్నసంతర్పణ మంగళవారం నిర్వహించారు. ఉదయం ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతనం అన్నదానం ప్రారంభించారు. జి.మామిడాడ గ్రామంతోపాటు ఊలపల్లి, బిక్కవోలు, పెద్దాడ, రాజుపాలెం, గంద్రేడు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిక్కవోలు: మండలంలోని పలు గ్రామాల్లో అన్నసమారాధన కార్యాక్రమం నిర్వహించారు. మంగళవారం గణపతి ఉత్సవాలు భాగంగా పందలపాక సరిపల్లిపేట, కొంకుదురు అన్నసమారధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారి దర్శించుకుని అన్నసమారాధాన పాల్గొన్నారు. అలాగే బిక్కవోలు శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో భారీ భక్తులు స్వామి దర్శించుకున్నారు.

జీజీయూలో సినిమా షూటింగ్



షూటింగ్‌లో ఓ సన్నివేశం

రాజానగరం: స్థానిక గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో ఎంఏ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న (ఇంకా పేరు పెట్టని) సినిమా షూటింగ్ జరుగుతోంది. హీరోలు ధనుష్ రఘుముద్రి, వంశీ నల్లమిల్లి, హీరోయిన్లు శ్రీ, షలాకారెడ్డిలపై కాలేజీకి సంబంధించిన కొన్ని సన్నివేశాలను మంగళవారం చిత్రీకరించారు. రొమాంటిక్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినీమా ఉంటుందని రచయిత, దర్శకుడు శివ కాగితపు తెలిపారు.

అనుమతుల్లేకుంటే కఠిన చర్యలు



ఆక్రమణలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

సీతానగరం: గ్రామాల్లో పంచాయతీ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం సీతానగరం బస్టాండ్ సెంటర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా జరుగుతున్న భవన నిర్మాణం పనులను తహసీల్దార్ నిలిపివేయించారు. ఆయన మాట్లాడుతూ గ్రామకఠం భూమిలో పంచాయతీ అనుమతులు లేకుండా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సర్వే నంబరు 81 గ్రామ కంఠమని రికార్డుల్లో ఉందన్నారు. ఇక్కడ చెరువు లేదని, గతంలో నీరు వెళ్లడానికి చెరువు ఏర్పాటు చేసుకుని ఉంటారని, అనుమతులు లేకండా భవన నిర్మాణ పనులు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి నాగరత్నం, వీఆర్వో నందీశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పెదపూడి: పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ఎమ్మెల్యే చేశారు. తహసీల్దార్ పీ.వీ.సీతాపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యాలయంలో మండలంలోని 23000 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ముద్రగడ కోలుకోవాలని పూజలు



ముద్రగడ త్వరగా కోలుకోవాలని బాల గణపతి ఆలయంలో పూజలు చేస్తున్న అభిమానులు

రంగంపేట: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పొలిటికల్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్ ముద్రగడ పద్మనాభం అనారోగ్యం నుంచి త్వరగా కోలుకుని, తిరిగి పార్టీలో యాక్టివ్‌గా పాల్గొనాలని దొడ్డిగుంట గ్రామంలో ఆయన అభిమానులు మంగళవారం బాల గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు అడబాల మరిడయ్యకాపు మాట్లాడుతూ ముద్రగడ కుటుంబం ఒక ఉద్యమ కుటుంబమని, ఆయన తండ్రి ముద్రగడ వీరరాఘవరావు 1965లో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గురించి తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేయగా ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 68 మంది శాసన సభ్యులు రాజీనామా చేశారని, అందువల్ల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ అభిమానులు చోడాబత్తుల రాంబాబు, పంజా బూరయ్యకాపు, పేపకాయల వెంకన్న, కర్రి దుర్గయ్య, చోడాబత్తుల దుర్గయ్య, ఎల్.కొండయ్య, అడబాల బుల్లిరాజు, అడబాల నాని, మల్లెల సత్యనారాయణ పాల్గొన్నారు.

15 లోపు ఈ-పంట నమోదు చేయించుకోవాలి



జి.మామిడాడలో మాట్లాడుతున్న ఏడీ దుర్గాలక్ష్మి

పెదపూడి: రైతులందరూ ఈనెల 15వ తేదీలోపు ఈ-పంట నమోదు చేయించుకోవాలని కాకినాడ ఏడీ దుర్గాలక్ష్మి అన్నారు. జి.మామిడాడ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ దుర్గాలక్ష్మి, ఏఓ సత్యప్రసాద్, రైతులు కలసి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ యూరియా బదులుగా నానో యూరియాను ఉపయోగించాలని తద్వారా రైతుకు, భూమికి ఎన్నో విధాలుగా ఉపయోగం ఉంటుందని, సాగు ఖర్చు తగ్గుతుందని వివరించారు. బుధవారం మండలంలో నిర్వహించే సామూహిక ఎలుకల నిర్మూలన మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు సూచనలు, సలహాలు రైతులు పాటించి సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక, నాణ్యమైన దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు పి. భ్రమరాంబ, అశ్వక్ ఖాన్, ఏఈఓ శ్రీనివాసు గౌడ్, రైతులు పాల్గొన్నారు.

జనసంద్రమైన రాజానగరం



రాజానగరంలో పెదిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

రాజానగరం: దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థానిక వైఎస్సార్ జంక్షన్‌కి నియోజకవర్గంలోని సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల నుంచి వైఎస్సార్ సీపీ క్యాడర్ భారీ ఎత్తున తరలివచ్చింది. దీంతో వైఎస్సార్ జంక్షన్ అంతా జన సంద్రమైంది. వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలతో హోరెత్తించారు. వైఎస్సార్ సీపీ పార్టీ పతాకాలను భుజాన వేసుకున్న కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో కేరింతలు కొడుతూ ×వైఎస్సార్ సీపీకి, అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి, జక్కంపూడికి జేజేలు పలికారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెదిరెడ్డి రామచంద్రారెడ్డి జంక్షన్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. మరో మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సువర్ణ పాలన గురించి గుర్తు చేస్తూ, జనావళిలో ఆయన నాటికీ, నేటికీ, ఏనాటికీ చిరస్మణీయుడేనన్నారు. ఇదే సమయంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, జి.శ్రీనివాస్‌నాయుడు, యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, రుడా మాజీ చైర్మన్ షర్మిలారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గంగిశెట్టి సోమేశ్వర్రావు, మండల కన్వీనర్ దూలం పెద్ద, కోకన్వీనర్ గండి నానిబాబు, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు, ఎంపీపీ జోత్స్న, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, బీసీ సెల్ ప్రతినిధి దుర్గారావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ అబ్బాయిరెడ్డి తదితరులు

అనపర్తి: అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ పోటీలలో తూర్పుగోదావరి జిల్లా తరుపున పాల్గొన్న జీబీఆర్ విద్యార్థిని బి.ప్రసన్న భార్గవి తృతీయ స్థానం కైవసం చేసుకుని ప్రతిభను కనబరచారు. ఆగస్టు 29, 31 తేదీల్లో ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో జరిగిన పోటీల్లో ఆమె కీలక పాత్ర పోషించారు. యానాంలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నమెంట్‌లో టి.హేమంత్ దుర్గప్రసాద్ పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఓపెన్ టోర్నమెంట్‌లో తూర్పుగోదావరి జిల్లా జట్టు మొదటి స్థానాన్ని సాధించడంలో ముఖ్య క్రీడాకారులుగా ఉన్నారు. వీరిని కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ ఆదిరెడ్డి(కొండబాబు), ప్రిన్సిపాల్ పీఆర్ఎల్ స్వామి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌పీ అబ్బాయిరెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు ఎంవీవీ రామారెడ్డి(మహేంద్ర), కె.రాజు, తిరుమలశెట్టి విజయ్ బర్న బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.